మన్యం జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేసేంత వరకు పోరాడుతాం : ఏఐఎస్ఎఫ్

- వైద్య విద్యను దూరం చేసే 107, 108 జీవోలను రద్దు చేయాలి
- యువగలం పాదయాత్రలో విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలి
ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందల నాసర్ జి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్/బెలగాం : రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని శనివారం ఏఐఎస్ఎఫ్ పార్వతీపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జి, సహాయ కార్యదర్శి నాగభూషణం మాట్లాడుతూఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఇచ్చినటువంటి హామీలో భాగంగా పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.వైసీపీ ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత చదువులకు దూరం చేసే పద్ధతులలో జీవో నెంబర్ 77 తీసుకువచ్చి కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలు చదివే వారికి మాత్రమే ఫీజు రీయింబర్స్మెంట్ పథకం వర్తింపజేస్తుందని ప్రైవేట్ విద్యాసంస్థల్లో పీజీ చేసే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వర్తించదని జీవో నెంబర్ 77 తీసుకోవడం జరిగిందన్నారు, తక్షణమే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులతో కిటకిటలాడుతున్న యూనివర్సిటీలలో రాష్ట్రవ్యాప్తంగా కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ తీసుకోవడం వల్ల యూనివర్సిటీలో విద్యార్థులు లేనటువంటి దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలో బాగుపరచాలంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కామన్ ఎంట్రెన్స్ ప్రవేశ పరీక్షను రద్దు చేసి ఏ యూనివర్సిటీకి సంబంధించిన ప్రవేశ పరీక్ష హ యూనివర్సిటీ నిర్వహించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యను పేదలకు దూరం చేసే విధంగా జీవో నెంబర్ 107 108 తీసుకువచ్చి వైద్య విద్యను కోట్ల రూపాయలకు అమ్ముతుండడంతో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ జీవోలను రద్దు చేస్తూ ప్రతి పేద విద్యార్థికి వైద్య విద్యను అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారని గుర్తుకు చేశారు, తక్షణమే పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే జీవో నెంబర్ 107,108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రవికుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్‌కి సొంత బిల్డింగ్ల కేటాయించి మరమ్మత్తుల్లో ఉన్న వాటిని పూర్తిచేయాలని కోరారు. గిరిజన విద్యార్థుల మరణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్ పై పారాలీగల్ వాలంటీర్లకు అవగాహన

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్‌పై యువతకు అవగాహన కల్పించారు. శనివారం న్యాయవాది గంటా రాజ కుమార్, మీడియేషన్ మరియు లోక్ అదాలత్ గురించి వివరించారు. ఎన్జీవో, లోక్ అదాలత్ మెంబర్ వెంకటరావు పారా లీగల్ వాలంటీర్స్ కు లోక్ అదాలత్ గురించి న్యాయ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాలకొల్లు శ్రీనివాస్ మరియు పార లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

పలువుర్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి

విశాలాంధ్ర - కురుపాం : కురుపాంకి చెందిన సీనియర్ కార్యకర్తలు ఆరోగ్యం బాగోలేదని విషయం తెలుసుకొని రాష్ట్ర విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శనివారం లఖనాపురం జోగిశెట్టి, సించెలాపు సీతారాం, నేరేడుబిల్లి రమణమ్మ ల గృహాలకు వెళ్లి వారి యొక్క ఆరోగ్యం గురించి తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని, తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే గత కొద్ది రోజులు క్రితం శివన్నపేట మరణించిన కర్రి లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కన్వీనర్ కెవి కొండయ్య, కోలా రంజిత్ కుమార్, బలగ రామకృష్ణ, ఆకుల రమేష్, చందక రామకృష్ణ, సుకేష్ పండా నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని పనుకుపేట గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో పాండ్రంకి త్రివిక్రమ రావు శనివారం నాడు పరిశీలించారు. డి అప్పల నాయుడు పొలం నుండి డిసింహాచలం పొలంవరకు నిర్మిస్తున్న ఆర్‌సిపి రోడ్డు పనుల పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామంలో జరుగుతున్న పలుఅభివృద్ధి పనులను కూడా తనిఖీ చేశారు. ఇదిలా ఉండగా ఏప్రిల్ పెన్షన్లకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి బ్యాంకు ద్వారా నగదు నిల్వలు అందించే చర్యలు తీసుకున్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఏప్రిల్ 1 పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

600 చీరలను పంపిణీ చేసిన బర్ల వెంకటరమణ

విశాలాంధ్ర - సీతానగరం : ఉగాది పండగ సందర్భంగా మండలంలోని నిడగల్లు గ్రామానికి చెందిన టిడిపినేత బర్ల వెంకటరమణ గ్రామంలోని ఆడపడుచులకు 600 చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవంతో పాటు ఉగాది పండగను పురస్కరించుకొని ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇంటింటికి వెళ్లి చీరలను మహిళలకు అందజేసినట్లు తెలిపారు. ఆయనతో పాటు గ్రామంలోని పలువురు టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఫాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న

విశాలాంధ్ర - కురుపాం : తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన ఫాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానస్పద మృతి పై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేపట్టాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్ ఆఫీస్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ,, ఫాస్టర్ ప్రవీణ్ మృతి పై ఇప్పటికే రెండు రాష్ట్రాలలో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక, వివిధ క్రైస్తవ సంస్థలు, ఫాస్టర్ల సంఘాలు, మైనార్టీ, ప్రజా సంఘాల ఐక్య వేదికలు ఆందోళనలు ముమ్మరంగా చేస్తున్నాయని, ప్రవీణ్ మృతిపై అనేక అనుమానాలు వ్యక్తమ వుతున్నందున ప్రభుత్వాలు వెంటనే సమగ్ర దర్యాప్తు చేపట్టి, దోషులను పట్టుకొని, భవిష్యత్తు లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 2014లో దేశంలో బీజేపీ అధికారం చేపట్టిన నాటినుండి, దేశంలో మైనారిటీలపై దాడులు, హత్యలు, జరుగుతుండడంతో ఆ వర్గాలలో అబద్రతా భావాము ఆవహించిందన్నారు. రెండవ శ్రేణి ప్రజలుగా చూస్తున్నారని, మణిపూర్ ఘటనలే ఇందుకు ఉదాహరణలని అన్నారు,కుల, మత విబేధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు సోదరబావాముతో ఉంటేనే దేశానికీ మేలు జరుగు తుందన్నారు, ఫాస్టర్ ప్రవీణ్ మృతి వెనుక మతోన్మాదుల శక్తుల. కుట్ర ఉందన్న అనుమానాలు నిగ్గు తెల్చేలా ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినముగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య అక్కులు,, శివన్న సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోను : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి ఆదాడ మోహన్ రావు ఆదేశాలుమేరకు ఆపార్టీ నాయకులు కూటమి ఎంఎల్ఏ బోనెల విజయ్ చంద్రని కలిసి నియోజక వర్గంలో ఉన్న పార్టీ కార్యకర్తల నాయకుల సమస్యలను తెలియజేశారు. ఈ విషయంలో స్పందించిన జనసేన పార్టీ ఇన్చార్జి ఎంఎల్ఏతో పలు సమస్యలపై మాట్లాడారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ నామినేటెడ్ పోస్టు విషయంలో పార్టీ ఆదేశాలకు మేరకు చేస్తానని, నా పరిధిలో ఉన్న ఏ సమస్యలైనా పరిష్కారం చేస్తానని, ఈ కూటమి ప్రభుత్వం ఇంకో పది సంవత్సరాలు ఇలాగే కొనసాగుతుందని మా నాయకులను జనసేన పార్టీ నాయకులను ఒకేలా చూస్తానని జనసేన పార్టీ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోనన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండల అధ్యక్షులు పాటి శ్రీనివాస్ రావు,పార్వతిపురం మండలం సీనియర్ నాయకులు బంటు సురేష్ కుమార్ అన్నా బత్తుల దుర్గాప్రసాద్, బలిజిపేట మండల సీనియర్ నాయకులు రఘు మండల అప్పలనాయుడు గంట్యాడ సోమేశ్, పార్వతిపురం పట్టణ నాయకులు పిన్నింటి జయ కృష్ణ రెడ్డి కరుణ, బొంగు సురేష్ దురగాసి రవి, తాళబత్తుల శ్రీను పిన్నింటి తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతిపై సమగ్ర నివేదిక ఇవ్వండి

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.డివిజి ఆదేశం - విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - సీతంపేట : ఐటీడీఏ పరిధిలో దోనుబాయి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి చెందిన సంఘటనపై విశాలాంధ్రలో శుక్రవారం ప్రచురించిన వార్తకు స్పందించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆవేదన వ్యక్తం చేసారు. దోనుబాయి ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువు తున్న సవర చలపతి మంచంపై నుంచి పడి మృతి చెందిన సంఘటన వివరాలను సంబంధిత అధికారులను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. విద్య కోసం కుటుంబాలకు దూరంగా వుంటూ చదువుకుంటున్న విద్యార్థుల పట్ల అందరూ బాధ్యత తో వ్యవహరించాల్సివుందనీ, విద్యార్థి మృతికి సంబంధించి జిల్లా అధికారులు గిరిజన సంక్షేమ డిడికి సమగ్ర నివేదిక అందించాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆదేశించారు. ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి స్పందన పై పార్వతీపురం మన్యం జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు అభినందనలు తెలిపారు.

ఆదివాసి సమస్యలపై ఐటీడీఏ వద్ద ధర్నా

విశాలాంధ్ర - సీతంపేట : మండల కేంద్రంలో ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివాసి గిరిజన సంఘం రైతు సంఘం నాయకులు స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నుండి ఐటిడిఏ వరకు నిరసన ర్యాలీ చేసుకుంటూ ధర్నా చేశారు. గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని, జీసీసీ అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని, 80 కేజీల జీడిపిక్కలు బస్తాను రూ 16,000 కు ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జీసిసి పరిశ్రమ ఏర్పాటు చేయాలని, గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, సీతంపేటలో నిర్మిస్తున్న వంద పడక ఆసుపత్రి మరియు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు అనంతరం గిరిజన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఐటీడీఏ ఏపీవో చినబాబుకు అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఎం తిరుపతిరావు లక్ష్మణరావు, సొంబయ్య, భాస్కర రావు, దారపాడు సర్పంచ్ సుందరమ్మ,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీతంపేట సబ్ ఇన్స్పెక్టర్ అమ్మనరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

నేడు, రేపు ఆస్తి పన్ను వసూళ్లకు ప్రత్యేక కౌంటర్లు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఆర్థిక సంవత్సరం ముగింపు కారణంగా ఆస్తి పన్ను వసూళ్లకు ప్రత్యేక కౌంటర్లను ఈనెల 30, 31 తేదీలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తి పన్ను బకాయిలపై 50% వడ్డీ రాయితీ ప్రభుత్వం ప్రకటించిన కారణంగాఅన్ని పట్టణ స్థానిక సంస్థల్లోనూ ఈ నెల 30, 31 తేదీల్లోనూ పన్ను వసూళ్ల కౌంటర్లు పని చేసేలా చర్యలు తీసుకోవాలని పురపాలక శాఖ సంచాలకులు వి.సంపత్ కుమార్ ఆదేశాలు జారీ చేశారన్నారు. కొన్నిరోజులుగా పట్టణ ప్రజలు పెద్దఎత్తున పన్ను బకాయిలు చెల్లించేందుకు ముందుకొస్తున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆది, సోమవారాలు కూడా ఆస్తి పన్ను వసూలు కౌంటర్లు ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు పని చేసేలా రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక కౌంటర్లను మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పన్నుల వసూళ్లలో పాలకవర్గ సభ్యులు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

మరో మారు బయటపడ్డ పాడేరు నియోజకవర్గం తెదేపా వర్గ పోరు

- ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ఒకచోట
- రాష్ట్ర పర్యటక సభ్యులు రమేష్ నాయుడు ఒకచోట
- ఎటు తేల్చుకోలేక అయోమయంలో నియోజకవర్గ కార్యకర్తలు

విశాలాంధ్ర - పాడేరు : తెలుగు దేశం పార్టీ ఆవిర్భవించి 43 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు కలిసికట్టుగా ఎక్కడికక్కడ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని అధిష్టానం ఆదేశాలు ఉన్నప్పటికీ దీనిని బేఖాతరు చేస్తూ పాడేరులో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వర్గాలు వారిగా విడిపోయి నిర్వహించారు. పాడేరు నియోజకవర్గంలో ఆది నుండే వర్గ పోరుతో సదమతమవుతుంది. గత సార్వత్రిక ఎన్నికల్లో ఓటమిపాలైన కూడా పార్టీని కలిసికట్టుగా ముందుకు నడిపించడం, అందరూ కలిసి కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో అయోమయంలో పాడేరు నియోజకవర్గం తెదేపా కార్యకర్తలు ఉన్నారని చెప్పడానికి శనివారం జరిగిన 43వ తెదేపా ఆవిర్భావ దినోత్సవం నిదర్శనం అనే చెప్పాలి. నియోజకవర్గంలో ఉన్న రాష్ట్ర నాయకుల నుండి గ్రామస్థాయి కార్యకర్త వరకు నియోజకవర్గంలో ఉన్న ఇన్చార్జి వెంట నడుస్తూ కార్యక్రమాలు చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశాలు చేస్తున్నప్పటికీ పాడేరు నియోజక వర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను పట్టించుకోకుండా, ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా పార్టీ కార్యక్రమాలు చేస్తూ కార్యకర్తలను అయోమయంలో నెట్టుతున్నారు. శనివారం నియోజక వర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, జీసీసీ సభ్యులు బొర్రా నాగరాజు, మరికొంత నాయకులు కార్యకర్తలతో పాడేరు ఓల్డ్ బస్టాండ్ వద్ద జెండా ఆవిష్కరణ చేసి 43వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటే, రాష్ట్ర పర్యటక శాఖ సభ్యులు కిల్లు వెంకట రమేష్ నాయుడు, మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడ వెంకట సురేష్ కుమార్ లతో ఓల్డ్ బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి రమేష్ నాయుడు గృహంలో జండా ఆవిష్కరణ చేశారు. దీంతో పాడేరు నియోజక వర్గం లో మరో మారు తెలుగుదేశం పార్టీ వర్గ పోరు బయట పడింది. పాడేరు నియోజక వర్గం పై తెదేపా అధిష్టానం దృష్టిసారించి వర్గ పోరుని రూపు మాపి, నాయకులను ఒక్కటిగా చేసి నియోజకవర్గ అభివృద్ధికి సహ కరించాలని పలువురు కార్యకర్తలు వేడుకుంటున్నారు. లేదంటే మరో మారు పాడేరులో తెదేపా ఓటమి ఖాయమని వారు ఆవేదన చెందుతున్నారు. ఆ దిశగా అధిష్టానం చర్యలు చేపడుతుందో లేదో వేచి చూడాల్సి ఉంది.

ఉగాది పర్వదినాన టీటీడీ పంచాంగ శ్రవణ కార్యక్రమాలు

విశాలాంధ్ర - కొయ్యూరు : తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని టీటీడీ ప్రోగ్రాం అసిస్టెంట్ చల్లా సత్య నారాయణ తెలిపారు. ఈ మేరకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో గల వలు ఆలయాల్లో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం చింతలపూడి పంచాయతీ సింగరాలపాడు గ్రామ రామాలయంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది సంబరాల్లో భాగంగా పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే అనకాపల్లి జిల్లా పాపయ్యపాలెం రామాలయంలోనూ, విశాఖపట్నం జిల్లా ఎంవిపి కాలనీలో గల హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యాలయంలో ఉగాది వేడుకలు పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జీలుగు చెట్టు పడి ఇల్లు కోల్పోయిన బాధిత గిరిజన మహిళలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కొయ్యూరు : గాలి వాన బీభత్సానికి జీలుగు చెట్టు కూలి తాటాకు ఇంటిపై పడిపోవడంతో నిరుపేద గిరిజన మహిళ నిలువ నీడను కోల్పోయి దీనస్థితిలో ఉంది . దీంతో చలించిన ధార్మిక సేవా సంస్థల ప్రతినిధి డివిడి ప్రసాద్ దాతల సహకారంతో సమకూర్చిన నగదును శనివారం అందజేశారు. కొయ్యూరు మండలం కినపర్తి పంచాయతీ వలసంపేట గ్రామానికి చెందిన చదల శాంతమ్మకు డివిడి ప్రసాద్ సమకూర్చిన 6వేల ఐదు వందలు నగదును గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటాకు ఇల్లు కూలి పోవడం, అదే సమయంలో తన కూతురును పురుటికి తీసుకొచ్చి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మాధ్యమాల ద్వారా తెలుసుకున్న దాతలు పై విధంగా స్పందించారన్నారు. అలాగే వలసంపేట గ్రామస్తులు అందరూ 2 వేల రూపాయలు, 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, టిడిపి నాయకులు లోత భీమరాజు, పోత్తూరు దేముడు, వైస్ సర్పంచ్ సద్దా రమణ, వీసా కమిటీ మెంబర్ డోలా రమణ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

తారు రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు ఆందోళన

విశాలాంధ్ర - హుకుంపేట : మండలంలోని, గన్నేరు పుట్టు పంచాయితీ, గొప్పుగరువు, పొర్లు గ్రామాల ప్రజలు తారు రోడ్డు మంజూరు చేయాలని ఆందోళన చేశారు. శనివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తారు రోడ్డు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సూడి పల్లి కొండలరావు మాట్లాడుతూ గవ్వల మామిడి జంక్షన్ నుండి గొప్పుగరువు, పీవీటీజీ గ్రామం, పొర్లు వరకు సుమా రుగా 3 కిలో మీటర్లు దూరం సరేనా రోడ్డు సదు పాయం లేని కారణంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని ఆయన అన్నారు. గతంలో రూ 2.50 లక్షలు మండల పరిషత్ నిధులతో మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టినప్పటికీ వర్షాకాలం లో రహదారి కోతకు గురి కావడం తో అంబులెన్స్, జీపులు, వ్యాన్‌లు కూడ గ్రామాలకు రావడం లేదని, ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లు కట్టుకోవాలన్న, కావలసిన సామాగ్రి సిమెంట్ మెటీరియల్ తేవడానికి కష్టంగా ఉందని ఆయన అన్నారు. లేకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఐటీడీఏ ఎదుట ఆందోళనలు చేపడతామనీ ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వంతాల నాగేశ్వరరావు, అప్పన్న, లచ్చన్న, సుబ్బారావు, సింహాచలం, మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా పారిశుద్ధ్య కార్మికులు నియామకం జరుగలేదు

జీజీహెచ్ పర్యవేక్షకురాలు డా. విశ్వమిత్ర

విశాలాంధ్ర - పాడేరు : ఈ నెల 29 శనివారం విశాలాంధ్ర పత్రికలో ప్రచురితమైన " పారిశుద్ధ్య కార్మి కుల పాట్లు" అనే కథనానికి పాడేరు జిజిహెచ్ పర్యవేక్షకురాలు డా. విశ్వమిత్ర స్పందించారు. పాడేరు సర్వజన సామాజిక ఆసుపత్రి నందు పారిశుద్ధ కార్మికుల నియామక ప్రక్రియ థర్డ్ పార్టీ ద్వారా ఔట్ సోర్సింగ్ విధానంలో జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి పర్యవేక్షకు రాలుకు నియామక ప్రక్రియతో ఎటువంటి సంబంధం లేదని, ఆయా కార్మికుల అర్హతలు, జీతభత్యాలు, నియామకం పర్యవేక్షకురాలి అధ్వర్యంలో జరుగవని, వారి పనివేళలు, నియమావళి, హాజరు, రోగులతో వారి ప్రవర్తనా తీరు పరిశీలిరచడం మాత్రమే పర్యవేక్షకులు ఫరిధిలో వుంటుందని వివరించారు. ఐనప్పటికీ ఇటీవల క్రొత్తగా పారిశుద్ధ కార్మికులు నియామకం జరుగలేనందున సిఫారసు లేఖల ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు.

మాజీ వాలంటరీ మరణం బాధాకరం

పాడేరు శాసనసభ్యుడు విశ్వేశ్వర రాజు

విశాలాంధ్ర - చింతపల్లి : మాజీ వాలంటీర్ మరణం బాధాకరమని వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షుడు,పాడేరు శాసనసభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. గత ప్రభుత్వంలో అంతర్ల గ్రామంలో గ్రామ వాలంటీరిగా సేవలందించిన కవడం సోమలింగం అనారోగ్యంతో శుక్రవారం మరణించిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యుడు విశ్వేశ్వర రాజు శనివారం అంతర్ల గ్రామం చేరుకుని మాజీ వాలంటీర్ సోమలింగం భౌతిక కాయానికి నివాళులర్పించడమే గాక అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైకాపా శ్రేణులు పాల్గొన్నారు.

నాటు సారా రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేద్దాం

విశాలాంధ్ర - చింతపల్లి : నాటు సారా తయారు చేసిన క్రయవిక్రయాలకు పాల్పడినా ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ కూర్మారావు అన్నారు. నవోదయం - 2.0 కార్యక్రమం లో భాగంగా శనివారం మండలం లోని లమ్మసింగి, తాజంగి, లోతుగెడ్డ జంక్షన్, జీకే వీధి మండలంలోని అసరాడ పెదవలస, రంపుల, కొయ్యూరు మండలంలోని పరదేశీ పాకలు, బంగారంపేట గ్రామాలలో ప్రచారరథం ఏర్పాటు చేసి నాటుసారాకు వ్యతిరేకంగా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా చింతపల్లి లోని పాత బస్టాండ్ కూడలి లోని గాంధీ సెంటర్ వద్ద లకార్డులు చేత బూని నాటు సారాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటుసారా తయారు చేసినా, క్రయవిక్రయాలకు పాల్పడినా ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాటుసారా సంబంధిత ఫిర్యాదుల కొరకు 14405 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, దానికి సమాచారం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ను నాటుసారా రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ప్రారంభించిన నవోదయం- 2.0 కార్యక్రమానికి అందరూ సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై కరుణలత, కానిస్టేబుల్ ఆర్‌డి నాయుడు, చంద్రరావు, రవితేజ, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదవాడికి పట్టెడు అన్నం పెట్టిన పార్టీ టీడీపీ : రాష్ట్ర జీసీసీ మాజీ చైర్మన్ ఎంవివి.ప్రసాద్

విశాలాంధ్ర - కొయ్యూరు : పేదవాడికి కూడు గూడుతో పాటు పట్టెడన్నం పెట్టిన పార్టీ తెలుగుదేశం అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జీసీసీ చైర్మన్ ఎం వివి ప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మండలంలో పండుగ వాతావరణం మధ్య టిడిపి శ్రేణులు నిర్వహించారు. ఆర్ కొత్తూరు గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు ఆర్ గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎంవివి ప్రసాద్ పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. కినపర్తి పంచాయతీ వలసంపేట గ్రామంలో చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుచ్చర చిట్టిబాబు టిడిపి జెండా ఆవిష్కరణ చేయగా, డౌనురులో తెలుగుదేశం పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు బోనంగి సత్యవతి జెండాను ఆవిష్కరణ చేశారు. అలాగే కొండ గోకిరి పంచాయతీ కేంద్రంలో టీడీపీ బూత్ కమిటీ ఇన్చార్జ్ ఏలూరు రత్నం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇలా మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో టిడిపి జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా జిసిసి మాజీ చైర్మన్ ఎం వివి ప్రసాద్ మాట్లాడుతూ పేదవాడికి పట్టడం పెట్టాలని సంకల్పంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆయన కొనియాడారు. ఆయన అడుగు జాడల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలోనూ సంక్షేమంలోని తనకంటూ ప్రత్యేకత చాటుకుని ముందుకు దూసుకుపోతున్నారని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం అభివృద్ధి సంక్షేమం సమపాలల్లో అందిస్తూ ప్రజలు మన్నలను పొందుతున్నారని తెలియ జేశారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో గిరిజన ప్రాంతమైన అల్లూరి జిల్లాను విద్యా రంగంలో అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లాలని ప్రకటించడం అభినందనీయమన్నారు. అంతే కాకుండా జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం గిరిజనులు పట్ల ఆయనకున్న ప్రత్యేక శ్రద్ధ అని కొని ఆడారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. తెలుగు దేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఆర్ కొత్తూరు సర్పంచ్, సీనియర్ నాయకులు ఉండ నాగేశ్వరరావు, శ్రీరాములు, గోవిందు శ్రీనివాసు వైస్ ప్రెసిడెంట్ అప్పల నాయుడు, ఉప సర్పంచ్ రాజబాబు, తోకల దేవి, గర్రెంగి రాజేశ్వరి, సురేష్ పట్నాయక్, ఆదిలక్ష్మి, పంపరబోయిన శ్రీను, గర్రెంగి శ్రీను, భద్రమ్మ, శిరీష, చిన్న పూర్ణ, వార్డ్ మెంబర్ పొట్టిక లక్ష్మణరావు, టిడిపి సీనియర్ కార్యకర్తలు జుర్రా చిట్టిబాబు, పక్కుర్తి కృష్ణ, వరలక్ష్మి, సీనియర్ నాయకులు పోత్తూరు దేముడు, లోత భీమరాజు, ఉప సర్పంచ్ చెద్ద రమణ పాల్గొన్నారు.

ఘనంగా కొత్త అమావాస్య పండుగ

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం సీలేరులో శనివారం కొత్త అమావాస్య సందర్భంగా నూకాలమ్మ అమ్మవారి ప్రధాన పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జలవిద్యుత్ కేంద్రం సమీపంలో గల నూకాలమ్మ అమ్మవారిని స్థానిక సిపిహెచ్ క్యాంపులో గల నూకాలమ్మ అమ్మవారి ఆలయాల్లో ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నూకాలమ్మ అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారికి పసుపు కుంకుమ చీర సారెలను సమర్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో అన్నిగ్రామాల్లో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. టిడిపిజెండాను ఎగురవేసి, టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు ఎన్టీ రామారావుకు నివాళులు అర్పించారు. అనంతరం నియోజక వర్గంలో ఎమ్మెల్యే జై చంద్ర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో వారంతా పాల్గొన్నారు. గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నేతలు సాల హరగోపాల్, దామినేని భాను ప్రసాద్,పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు, గాజాపు తాతబాబు మంగమ్మ, గాజాపు శ్రీనివాసరావు, తోడబండి సూర్యనారాయణ, సింహాచలం నాయుడు, పరువాడ తిరుపతిరావు, శనపతి రాజుపాత్రుడు, గాజాపు వెంకట నాయుడు, బర్లవెంకటరమణ జొన్నాడతేరేజమ్మ గరికయ్య, కంకణాలపల్లి అరవింద్ కుమార్, సబ్బాన శ్రీనివాసరావు, బుడితి శ్రీనివాసరావు, ఇజ్జాడ రాంబాబు,తెంటు వెంకట అప్పల నాయుడు, ఉడమల సూర్యనారాయణ, ఏగిరెడ్డి భాస్కరరావు, రామక్రిష్ణనాయుడు, రెడ్డి సింహాచలం నాయుడు, సోమిరెడ్డి రమేష్, నాగభూషణరావు, శ్రీనివాసరావు, వంజరాపు గుంప స్వామినాయుడు, శ్రీరాములునాయుడు, మూడడ్ల వెంకటనాయుడు, వాకాడ పారినాయుడు, గొట్టాపు అప్పారావు, తెంటు రామారావు,, తేలుచంద్రశేఖర్, జి.అన్నం నాయుడు మజ్జి దత్తు,కొల్లి సురేష్, బొన్నాడ సత్యనా రాయణ, బోగి శంకరరావు, యాండ్రాపు ప్రసాదరావు, నీరస చంద్రశేఖరరావు జ్యోతి, కళ్యాణ బలరాం, బుడితి గోపాలకృష్ణ, పరశు రాము నాయుడు, పరిసినాయుడు,యాళ్ల రామినాయుడు, కంద్యాన రవీంద్రనాయుడు, బలగ ధనంజయనాయుడు, బూరాడ చిరంజీవి, బొమ్మినాయిని లక్ష్మణరావు, బోను శ్రీనివాసరావు, మీసాల వెంకట రమణ, సూరిబాబు,ఎన్ సతీష్, సాయి, జక్కుపకీరునాయుడు, మర్రాపు సత్య నారాయణ, తాన్న సత్యనారాయణ బొంగు సురేష్, మర్రాపు యోగేశ్వరరావు,, గుప్తాదిత్య పట్నాయక్, తేలు తిరుపతి, మర్రాపుశంకరరావు, సబ్బాన జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'తెలుగుదేశం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు.43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ..మన తెలుగుదేశం పార్టీ. అన్న'నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో సంచలనగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణం. పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం.తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా.తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా.తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా.తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా.ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా . రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా.బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా.. మన పసుపు జెండాదేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు. ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉంది. ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం.కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించి...తెలుగువాడి పౌరుషంలా రెపరెపలాడుతున్న మన తెలుగు దేశం జెండాకు, ఆ జెండామోస్తున్నకార్యకర్తలకు, నాయకులకు సెల్యూట్ చేస్తూ.చారిత్రాత్మక దినమైన నేటి రోజున...ప్రజాసేవకుపునరంకితం అవుతామని సంకల్పం చేస్తున్నాను.

కురుపాం : రాష్ట్ర విప్ ,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో కురుపాం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఘనంగా 43వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు దేశం పార్టీ జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలంకరణ చేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగు దేశం ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీ అంచెలంచెలుగా అభివృద్ధి పై పార్టీ వీడియో నాయకులు ,కార్యకర్తలు తో కలసి వీక్షించారు. పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి కోసం ఏర్పడిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని ,తెలుగు దేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆమె తెలిపారు. అందరుకీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే సీనియర్ కార్యకర్తలు బిడ్డిక కడాయి ,కోటి , పట్లాసింగి ఆనంద, రామారావు ,బోడేపు లక్ష్మణ్ ,కిమిడి వెంకటరావు లను శన్మానించారు ఎఎంసి చైర్మన్ కద్రక కళావతి ,మండల కన్వీనర్ కెవికొండయ్య ట్రైకార్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య,మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్ ,మాజీ ఎంపీపీ రమణమూర్తి, తెలుగు దేశం పార్టీ నాయకులు వెంకటరావు, రమేష్, రామకృష్ణ, చిరంజీవి, చంటి, దుర్గా రావు, వెంపటాపు భారతి, సుకేష్ వందా కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు లు పంపిణీ: గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడు తున్న కురుపాంకి చెందిన ఇద్దరు చిన్నారులుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేసిన మొత్తం రూ 4,26000/-ల చెక్కు లను రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి చేతుల మీదగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

చింతూరు : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చింతూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం దగ్గర మండల పార్టీ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయ సాధన కై చంద్రబాబు నాయకత్వం లో రాష్ట్ర అభివృద్ధి కి కృషి చేద్దాం అన్నారు. తెలుగుదేశం పార్టీని ఆనాడు నందమూరి తారక రామారావు కేవలం ఆరు నెలల్లో పార్టీని స్థాపించి విజయదుందబి మ్రోగించారన్నారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఈ సందర్భంగా కోరరు . ఎన్టీఆర్ విగ్రహం కు మాజీ మండల అధ్యక్షులు ఓబులనేని రామారావు చౌదరి, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ర్యాలీ గా వెళ్లి రాజీవ్ గాంధీ సెంటర్లో జెండాను ఆవిష్కరించారు ఒకరికొకరు స్వీట్ పంచుకొని పార్టీ ఆవిర్భావ రోజును పండుగ గా జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయ కులు ఆకోజు నూక చారి,తివారి మధు సూదన్ రావు,వాసా శ్రీరామ్మూర్తి రెడ్డి, సయ్యద్ ఆసిఫ్,కట్టా శంకర్,దూలయ,సాల్మన్ రాజు,సురేష్ చౌదరి,ముత్యాల శ్రీరామమూర్తి, నరసింహారావు చౌదరి, వినోద్,సన్యాసిరావు పాల్గొన్నారు.

ఎటపాక : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాయకులు , కార్యకర్తల సమక్షంలో అట్టహాసంగా నిర్వ హించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థా పకులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, అన్న, స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మువ్వ శ్రీనివాస్ , పార్టీ మండల అధ్యక్షుడు పుట్టి రమేష్ బాబు జెండా ఆవిష్కరణ చేసి , కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి మండల అధ్యక్షులు సర్పంచ్ కారం వేంకటేశ్వర్లు, ఎంపిటిసి పాయం దేవీ, మాజీ జెడ్పీటీసీ గోడేటి రవికుమార్, నాయకులు, పాల్గొన్నారు.

పార్వతీపురం : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారంనాడు పార్వతీపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు తదితరులు కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు,దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జీకే విధి : గూడెం కొత్త వీధి మండల కేంద్రంతో పాటు పలు పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పంచాయతీ ల వద్ద తెలుగుదేశం పార్టీ పార్టీ జెండా ను ఎగరవేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, బూత్ ఇన్చార్జులు పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29 వ తేది న స్వర్గీయ నాందమూరి తారక రామారావు స్థాపించి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, మారుమూల గిరిజన ప్రజల అభివృద్ధి కోసం పార్టీ ని స్థాపించి అనేక అభివృద్ధి కార్యక్రమలను చేసిన పార్టీ గా ప్రజల మన్ననలను పొందినన్నారు. అదే ఆశయాలు అదే బడుగు బలహీన మరియు గిరిజన ప్రజలకోసం ఎన్ టి ఆర్ ఆశయాలు కొనసాగిస్తూ ఇప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చాంద్రబాబు నాయుడు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో టిడిపి మండల అధ్యక్షులు ముక్కలి రమేష్,మాజీ మండల అధ్యక్షులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొర్రా బాలరాం, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు కొండలరావు, మండల యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు, పంద్ర నూకరాజు, కంకిపాటి గిరి బాబు,సర్పంచ్ సిరబల బుజ్జి బాబు, వైస్ సర్పంచు గుమ్మడి రాజబాబు, శెట్టి రామారావు,మామిడి నాగేంద్ర,సద్ద బుజ్జిబాబు, మామిడి అచ్చిరాజు, కిలో సింహాచలం, సాగిన రంగారావు, సాగిన చిన్నయ్య పడాల,ముర్ల భూపతి, రీమల నారాయణరావు, కొడబాల నారాయణ, జర్త చిన్నబ్బాయి, ముట్టడం శరభన్న దొర, అంపురంగి చంటిబాబు,కంకిపాటి గోవింద,కంకిపాటి రామారావు, పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని రేఖపల్లి కూడలి నందు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు టిడిపి నాయకులు జండా ఎగరవేసి పూలమాలలు వేసి స్వీట్లు పంచి ఘనంగా తెలుగుదేశం పార్టీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మొట్టమొదట 1983 వ సంవత్సరంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించడం జరిగిందనీ. అంచలంచెలుగా తెలుగుదేశం పార్టీ వెలుగులు నింపుతూనే ఇప్పటివరకు చిరస్థాయిగా నిలిచింది అని తెలియజేశారు. 'తెలుగుదేశం కుటుంబ సభ్యులకు'43 వ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. మన పసుపు జెండా అని కొనియాడారు. కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించిన ఘనత తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, బొర్రా నరేష్, ముత్యాల చంద్రశేఖర రావు, బి.సూర్య ప్రకాష్ రావు, బి సత్యనారాయణ, పెట్ట ముత్యాలరావు, కార్యకర్తలు, పెద్దలు గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

ఎటపాక : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం ఎటపాక పంచాయతీలో తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సీనియర్ నాయకులు పాటి చలపతి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పాటి.చలపతిరావు జిల్లా తెలుగు యువత నాయకులు పాటి. సంపత్ కుమార్ ఐ టి డి పి మండల ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో 4 దశాబ్దాల కిందట నందమూరి తారక రామారావు గారు తెలుగుదేశం పార్టీని ఆవిర్భవించారు.. పార్టీ పెట్టిన 9నెలలకే అధికారాన్ని స్థాపించి చరిత్ర సృష్టించారు.. ఎన్నో పథకాలను తీసుకొచ్చారు.. మహిళలకు అండగా నిలిచారు.. పేదలకు 2 రూపాయలకే కిలో బియ్యాన్ని అందించారు . .అంతే కాకుండా గవర్నమెంట్ బడులలో తిండి వసతిని కల్పించారు.. మద్యపానాన్ని నిషే ధించారు.. ప్రజలు మంచి పాలన అంద చేశారు..అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సరిహద్దు వెంకన్న , బానోత్ సక్రం, భానోత్ అశోక్, వార్డ్ మెంబర్ అలవాల వెంకటరావు, దాడి చిన్న సూరయ్య, తంగేళ్లపల్లి పుల్లయ్య చారి, కొమ్మరోజు కొండబాబు, దాడి రామకృష్ణ, దాడి శ్రీనివాసరావు, సగ్గుర్తి శంకరం, దాడి ప్రకాష్ రావు, పరివి నాగేశ్వరావు,పాలడుగు నవీను, గుమ్మడి నరసింహారావు,కొర్రపాటి సాయి, కోతుర్తి.గోపాలకృష్ణ, కొత్తుర్తి .కోటయ్య, కోతుర్తి శ్రీకాంత్, కోతూర్తి.సత్యనారాయణ, దుద్దుకూరి వీరబాబు, ఆనుగోజు అశోక్, సద్దెనపు సత్యనారాయణ, మాదంపురపు శేఖర్, చిర్రా వెంకటేశ్వర్లు, మల్లారపు సత్యనారాయణ, రాసాల మధు, సిరా ఎంకన్న, సిర్ర గంగరాజు, ఇలా సాగరపు నరేష్, చిక్కాల సత్యంచింతకాయల వెంకటేశ్వర్లు, కేదారపు సత్యనారాయణ, చింతకాయల సత్యనారాయన, సద్దెనపు వెంకటేశ్వర్లు,, సిలువేరు శీను, సిలివేరి సత్యనారాయణ, జట్ల,నాగేశ్వరావు, సద్దెనవ శివ, గుమ్మడి సాయికిరణ్, రెడ్డి బోయిన సాయిబాబా, లంకె పల్లి సత్యం, వలపర్ల మహేష్, వలపర్ల రాజేష్ వలపర్ల సత్తిబాబు , వలవర్ల సురేష్, పెరమళ్ళ నాగయ్య, లకమల వెంకటేశ్వర్లు, మాచర్ల సురేష్, దేగల వెంకటేశ్వర్లు దేగల సత్యనారాయణ, నక్కా కృష్ణార్జునరావ్, దాసరి పూర్ణ, తంబాల వెంకటకృష్ణ, సూది పాక నాగరాజు , దేగల వీరరాఘవులు,, ఉమ్మినేని సతీష్, తేజావత్ లక్ష్మణ్, బానోత్ అశోక్, అజ్మీర హరీష్ అజ్మీరా అనిల్ అజ్మీరా కోటి నాయక్, అజ్మీర శ్రీధర్, గుగులోత్ కోటయ్య, గూగులోత్ చందర్, గూగుల్ చరణ్ రావు, బానోత్ రాజేష్, ఇస్లావత్ వీరన్న, బానోత్ సేట్యా, బాణోత్ కిషన్, జాటోత్ చరణ్, గుండి సీతారాములు, గుండి రమేష్, గుండి పవన్ తదితరులు పాల్గొన్నారు

పాచిపెంట : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలో వాడవాడలా తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేశారు. మండల కేంద్రమైన పాచిపెంటలో అరుకు వాణిజ్య విభాగం కార్యదర్శి పూసర్ల నర్సింగరావు ఆధ్వర్యంలో పాచిపెంట ఉప సర్పంచ్ పల్లేడ వెంకటరమణ జండా ఎగర వేశారు. అలాగే పాంచాలి గ్రామంలో పాంచాలి సర్పంచ్ గూడెపు యుగంధర్ ఆధ్వర్యంలో జండ ఎగరవేశారు కర్రి వలసలో మాజీ సర్పంచ్ రౌతు తిరుపతి నయుడు ఆధ్వర్యంలో జండా ఎగరవేశారు. మండల కేంద్రమైన పాచి పెంటలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింగరావు మెహర్ బాబా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ గొప్పతనాన్ని పార్టీ వ్యవస్థాపక రూపకర్త ఎన్టీఆర్ గురించి మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు తరువాతే సామాన్యునికి ప్రభుత్వ పథకాలు అందజేయడం జరిగిందని అన్నారు తెలుగుదేశం పార్టీ పేదల పార్టీని కొనియాడారు తెలుగుదేశం ప్రభుత్వంతోనే ప్రతి ఇంటికి గడపకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఓలమాత పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క దక్కిందని అన్నారు. నియోజకవర్గ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన గుమ్మడి సంధ్యారాణి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దూసుకుపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లేడ ఉమామహేశ్వరరావు నడిపల్లి మెహర్ బాబా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అలజంగి సీతారాం మాదిరెడ్డి మజ్జ రావు లు తో పాటు ఎడ్ల మహేష్ కాకి బుజ్జి కొండంగి చిరంజీవి పాల్గొన్నారు.

సీతంపేట : మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'తెలుగుదేశం కుటుంబ సభ్యులకు' మండల అధ్యక్షుడు సవరతోట ముఖలింగం శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ..మన తెలుగుదేశం పార్టీ . అన్న నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో. సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్య మానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల అండదండలు, తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణం. పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో సీతంపేట మండల పార్టీ అధ్యక్షులు సవర తోట ముఖలింగం, ఐ టీడీపీ కోఆర్డినేటర్ హిమరక. పవన్, నిమ్మక. నాగేశ్వరరావు, ఎస్. మాలయ్య మరియు కార్యకర్తలు పాల్గొడం జరిగిందన్నారు.

పార్వతీపురం టౌన్ : పార్టీ జెండా మోస్తున్న ప్రతి కార్యకర్తను, నాయకులను అధిష్టానం గుర్తిస్తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. పార్వతీపురంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యాలయం నుంచి పాత బస్టాండ్ కు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి వెళ్లి 13వ వార్డు ఇందిరా కాలనీ జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానుభావులు ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ జెండాను భుజాలపై మోస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు నేను శిరసవంచి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. 43 సంవత్సరాలు తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని అన్నారు. మన భారతదేశంలో ఒక ఉప్పెన, ఒక సంచలనం సృష్టించిన రాజకీయ పార్టీ ఏదైతే ఉందో అదే మనకు తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అప్పట్లో రాష్ట్ర ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ మాటకు తిరుగులేదు అటువంటి వ్యక్తికి ఎదురెళ్లి నిలదీసిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు, అప్పట్లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, కాపాడి ఈరోజు మనం సగౌరవంగా నిలబడ్డామంటే అది అన్న నందమూరి తారక రామారావు గారి ఆశీస్సులేనని కొనియాడారు. అనంతరం ప్రతిభ కనబరిచిన కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. నియోజకవర్గం లోని రెండు కుటుంబాలకు 25 వేల రూపాయలు చెప్పున్న ఆర్థిక సహాయం అందజేశారు.

పాడేరు : తెలుగు ప్రజల గుండెచప్పుడు, ఆత్మగౌరవం తెలుగుదేశం అని ఆ పార్టీ పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి గారులి పేర్కొన్నారు. పాడేరులోని తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం స్థాపించింది తెలుగుదేశం పార్టీ అని ఈ 43 ఏళ్ల తన రాజకీయ ప్రస్థానంలో తెలుగువారి జీవన స్థితిగతులు మార్చడంలో కీలక భూమిక పోషించిందన్నారు. తెలుగు వాడిని తన పార్టీ తెలుగుదేశం అని చెప్పి 43 ఏళ్ల క్రితం పెట్టిన తెలుగుదేశం పార్టీ ఢిల్లీ రాజకీయాలను సైతం శాసించగలిగిందన్నారు.తెలుగు ప్రజలకు సంక్షేమాన్ని గాని అభివృద్ధిని గాని పరిచయం చేసింది పసుపు జెండా అని తెలిపారు. ఉండేందుకు గూడు లేక ఇబ్బంది పడుతున్న వారికి తొలిసారిగా 2 లక్షల పక్కా గృహాలను మంజూరు చేసింది అన్న ఎన్టీ రామారావు అన్నారు. రైతుల బిడ్డలను సైతం సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా మార్చి ప్రపంచ నలుమూలలకు పంపించగలిగిందిచంద్రబాబు నాయుడు తెలుగుదేశం మేనని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి సువర్ణ అక్షరాలతో లెక్కించ తగ్గది అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు, సామాన్యులు సైతం రాజ్యాంగబద్ధ పదవులు దక్కే అవకాశం కేవలం టిడిపితోనే సాధ్యమైందన్నారు. పాలనంటే ప్రజలకు తెలియని రోజుల నుంచి ప్రజలే పాలకులు అనే స్థాయికి తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు చింతపల్లిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, పెదిరెడ్ల బేతాళుడు లతో కలిసి తెదేపా వ్యవస్థాపక అధ్యక్షుడు, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి నవరస నటనా సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 మాసాలలోనే అధికారం చేపట్టి తెలుగు ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకున్నారన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టడానికి పుట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. పేదల ఆకలి తీర్చడానికి రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు చేయడమే గాక రాజకీయం అంటే ఏంటో నేర్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

జియ్యమ్మవలస : మండలంలోని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం పలు పంచాయతీలలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలో కుదమ పంచాయతీ కేంద్రంలో అరకు పార్లమెంటు పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు డొంకాడ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు పళ్ళ రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఇదిలా ఉండగా మండలంలో గౌరమ్మపేట పంచాయితీ వెంకటరాజపురం గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, మండల పరిషత్ అధ్యక్షులు బొంగు సురేష్, సీనియర్ నాయకులు దాసరి రామారావు తదితరులు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సాలూరు : తెదేపా అవిర్భావ దినోత్సవ వేడుకను శనివారం పట్టణం లో మంత్రి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యాలయం నుండి డీలక్స్ సెంటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మగౌరవ నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించబడిందన్నారు.పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లో అధికారం లోకి వచ్చి చరిత్ర సృష్టించిందన్నారు.అప్పటి నుండి తెలుగు ప్రజల అభివృద్ధి మరియు ఆత్మగౌరవం కాపాడటమే ధ్యేయంగా గడిచిన 43 సంవత్సరాలగా తెదేపా ప్రజలకు సేవ చేస్తుందని కొనియాడారు.పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు అయినందుకు సూచికగా పార్టీకోసం సేవలు అందిస్తున్న 43 మంది కార్యకర్తలకు ఘనంగా సన్మానించారు. అనంతరం సాలూరు ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పేద మహిళలకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్, మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్,పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

చింతపల్లి : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని చౌడు పల్లిలో ఆ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులతో కలసి పార్టీ జెండాను ఆవిష్కరించడంతోపాటు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఆవిర్భవించిన పార్టీ తెదేపా అన్నారు. గడచిన 43 ఏళ్లుగా పేదల సంక్షేమానికే గాక, రాష్ట్ర అభివృద్ధికి తెదేపా ప్రభుత్వం చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గొల్లోరి మంగు, శెట్టి నాగేశ్వరరావు, మధు, నాగం నాయుడు, కంట వెంకటరమణ, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కూనవరం : కూనవరంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఆ కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎడవల్లి కన్యకా పరమేశ్వరి మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పేదల సంక్షేమ పథకాలు ఈరోజు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. తెలుగు వాళ్ళ ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అనార్ ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎడవల్లి భాస్కరరావు మండల అధ్యక్షులు బరపాటి ప్రకాష్ షరీఫ్ ఎప్పు రాము చదలవాడ ప్రతాప్ గద్దిపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం : వై.రామవరంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని టీడీపీ నేతలు ఘనంగా జరిపారు. మాజీ ఎంపీపీ జీ.శ్రీకాంత్ పార్టీ జండా ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివి అన్నారు.కార్యక్రమం లో మహిళా అధ్యక్షురాలు రామలక్ష్మి, స్వామి రెడ్డి,వీరభద్రం,రెడ్డి లక్ష్మి, సావిత్రి, కుప్ప శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక : అల్లూరి సీతారామ జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో ఈరోజు తెలుగుదేశం 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెల్లిపాక సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం నందు విగ్రహానికి గజమాల వేసి జెండా ఎగరవేసి కేక్ కట్ చేసే, అలాగే పండ్లు పాలు ఇవ్వడం జరిగినది దీనిలో భాగంగా రాష్ట్ర నాయకులు కిలారి వెంకన్న గారు జిల్లా కన్వీనర్ నలజాల శ్రీకాంత్ ,నెల్లిపాక గ్రామ ప్రెసిడెంట్ ఏలూరు వెంకన్న గారు నవజాల మధు, సీనియర్ నాయ కులు ఒంగేటి సూర్య, సంక్రాంతి నరసింహారావు, గ్రామస్తులు దుద్దుకూరి శ్రీనివాసరావు, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రాణ రక్షణకు హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హెల్మెట్ వాడకం తప్పనిసరి అని ముఖ్యంగా పట్టణం బయట వాహనాలు నడిపేవారిపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి అచ్చట అవసరం అయ్యే మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆయన సూచించారు. ఇప్పటికే గుంతలు లేని రహదారులుగా అనేక రహదారులను తీర్చిదిద్దడం జరిగిందని తద్వారా ప్రయాణం సుఖంగా సౌకర్యవంతంగా జరుగుతుందని అన్నారు. రహదారి భద్రతపై విద్యా సంస్థలతో పాటు వివిధ రంగాల్లో వ్యక్తులకు అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి మాట్లాడుతూ రహదారి భద్రతపై అన్ని శాఖలు సమన్వయంతో చేస్తున్నామని తెలిపారు. ఈసమావేశంలో ఏఎస్పి అంకిత సురాన, డిప్యూటీ కలెక్టర్ డా. పి ధర్మచంద్రా రెడ్డి, పాలకొండ డిఎస్పి ఎం రాంబాబు, జిల్లా అటవీ అధికారి జీఏపి ప్రసూన, జిల్లారవాణాఅధికారి దుర్గా ప్రసాద్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు తదితరులున్నారు.

జీడి మామిడి పంటకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - వీరఘట్టం : పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం తూడి గ్రామ సచివాలయం కార్యదర్శి కి శనివారంవిజ్ఞాపన పత్రం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ జీడి మామిడి రైతుల సంఘం నాయకులు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చందక కేశవరావు మాట్లాడుతూ జిల్లాలో లక్ష ఎకరాలలో జీడి మామిడి పంట సాగుఅ తున్నది.ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రధాన జీవన ఆధారం జీడి మామిడి పంట. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అనుకూలించిక పోవడంతో విపరీతమైన మంచు కురవడం తో పువ్వు అంత మాడిపోవడం తో పంట దిగుబడులలో నష్టం జరిగిందని అయినా ఉన్న పంట అమ్ముకుందామన్నా రైతులకు నిరాశే కలుగుతుంది. అని ప్రస్తుతం కేజీ జీడిపిక్కలు 150 రూపాయలకు కొనుగోలు చేస్తున్నప్పటికీ రైతు చేతికి పంట వచ్చే సమయంలో ? 70 /- ,80/- రూపాయలకు మించి కొనుగోలు చేయటం లేదని గత అనుభవాలు తెలుపుతున్నయి. మరో ప్రక్క మామిడి వళ్ళను అమ్ముకొందామంటే మార్కెటింగ్ సదుపాయం లేక ఎక్కడో ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న బరంపురం మార్కెట్లో వ్యాపారుల అడిగిన ధరకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.తను సుమారు 20 ఎకరాలు మామిడి తోటను సాగు చేస్తున్నానని పుత దశలో అక్టోబర్ నవంబర్ నెలలో ఆరు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి మందులు పిచికారి చేసి పూతను కాపాడుకోగా నేడు పంట పింజ,కాయ దశలో ఉందని మరికొద్ది రోజుల్లో మార్కెట్లో అమ్ము కోవడానికి సిద్ధమవుతున్నామని తెలిపారు.అదే సమయంలో అక్కడ వ్యాపారులు ఉన్నవలంగా ధర తగ్గించే పరిస్థితులు వస్తున్నాయని ఇలాంటి ఒడిదుడుకులప్పుడు రైతును ఆదుకోవడానికి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి గ్రామ రైతు సేవా కేంద్రాల ద్వారా జీడి,మామిడి పంటలను సేకరించి రైతును ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వరి,మొక్కజొన్న, చెరకు తదితర పంటలకు ప్రభుత్వం ఏ విధంగా అయితే మద్దతు ప్రకటించి గ్రామ రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నదో అదే పద్ధతుల్లో పై పంటలను ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చందక కేశవరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సందర్భంగా ఆయన సాగు చేస్తున్న మామిడి పంట పెట్టుబడులు తదుపరి మార్కెటింగ్ సరిగా లేకపోవడంతో ఒరిస్సాలోని బరంపురం మార్కెట్‌కు పంటను తీసుకువెళ్లి అమ్ముకోవాల్సి వస్తుందని కనుక మన రాష్ట్ర ప్రభుత్వం వరి,మొక్కజొన్న,చెరకు తదితర పంటలకు ఏ విధంగా అయితే మద్ద ధరిచ్చి కొనుగోలు చేస్తున్నారో అదే పద్ధతిలో రైతు సేవా కేంద్రాల ద్వారా జీడి మామిడి తదితర పంటలను మద్దతు ధరను ప్రకటించి కొనుగోలు చేసి జీడి, మామిడి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తిచేశారు. విజ్ఞాపన పత్రం అందించిన వారిలో సంఘం జిల్లా కోశాధికారి బొత్స గౌర్నాయుడు మరియు ఆ గ్రామ జీడి మామిడి రైతులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం సీలేరులో టీడీపీ ఆవిర్భావ దినోత్సవంను టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గ అసెంబ్లీ కోఆర్డినేటర్ చిటికెల రాము, సీనియర్ నాయకుడు బొర్ర కృష్ణ, సన్యాసిరావు, రాము(జనసేన), కిముడు ముంది(బిజెపి), కార్యకర్తలు గోవింద్, జయ, రమణ, కాశి, రాము, సత్తిబాబు, మారిబాబు పాల్గొన్నారు.

18 మద్యం బాటిల్‌లు పట్టివేత

విశాలంధ్ర - కొమరాడ : ఒరిస్సా మద్యం పట్టివేత ఒరిస్సా నుండి ఆంధ్రకు అక్రంగా తరలిస్తున్న 18 మద్యం బాటిల్ లో పట్టుకున్నారు ఎస్సై కే నీలకంఠం తెలిపిన వివరాలు ప్రకారం శనివారం వాహనాల్లో తనిఖీ భాగంగా నగళ్ల వలస గ్రామం బంధుగాం బ్లాక్ కోరాపుట్టి జిల్లా చెందిన వ్యక్తి పేరు హిమ్మరక ప్రకాష్ వయస్సు 30 సంవత్సరాలు ఈ వ్యక్తి నుండి అక్రమంగా తరలిస్తున్న 18 మద్యం బాటిల్ లో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు.

రెండు కుటుంబాలకు రూ.25 వేలు చొప్పున ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పార్వతీపురం : తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న ప్రతీ కార్యకర్తకు టిడిపి అండగా ఉంటుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. ఆర్థికంగా ఇబ్బంది పడిన వారిని అక్కున చేర్చుకుంటు న్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే అనారోగ్యంతో మృతిచెందిన ఇద్దరి కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించి అన్నదమ్ముడిలా భరోసా కల్పించారు. పార్వతీపురం మండలం జమదాల గ్రామానికి చెందిన పుణ్యవతి, జోగిదొరమెట్టవలసకు చెందిన మండంగి దిట్టమ్మలకు చెరో రూ. 25వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్టీరామారావు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలతో ముందుకెళ్తున్నానని, వారి ఆదర్శాలను పాటిస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నానన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టమొచ్చినా నా దృష్టి తీసుకొచ్చిన వెంటనే నాకు తోచిన సహాయాన్ని చేస్తానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతీ ఒక్కరికీ అండగా నిలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపవాసం దేవునికి సాన్నిత్యాన్ని పెంచే ఆధ్యాత్మిక క్రమశిక్షణ

జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : రంజాన్ ఉపవాసం దేవునికి సాన్నిత్యాన్ని పెంచే ఆధ్యాత్మిక క్రమశిక్షణకు ప్రతీకగా జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ నెల ఉపవాసం ప్రధానంగా ఆధ్యాత్మిక క్రమశిక్షణతో పాటు స్వీయ నియంత్రణ ఏర్పాటు చేసుకోవడానికి, అన్ని శారీరిక కోరికలను ఇష్ట పూర్వకంగా త్యజించడానికి భక్తితో కూడిన వ్యాయామంగా భావించ వచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి, మాజీ ఎంపీపీ విజయ రాణి, ఏపీ ఎమ్ఐపి ప్రాజెక్ట డైరెక్టర్ ఎస్ ఏ రహమాన్, విశాఖపట్నం మైనార్టీ కార్పొరేషన్ ఏవో శర్మ, సిబ్బంది ప్రకాష్, వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ అహ్మద్, జిల్లా కాజీ రజ్వి, ఇమామ్ అహమ్మద్ అలీ, ముస్లిం మత పెద్దలు యాసీన్, హైదర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

జీసీసీ ద్వారా అటవీ ఉత్పత్తులు కొనుగోలు వేగవంతం

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం ఐటిడిఏ పరిధిలోని జి.సి.సి కొనుగోలు కేంద్రాల ద్వారా అటవీ వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లను వేగవంతం చేసినట్లు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు.జీసీసీ ద్వారా కొనుగోళ్లు చేస్తున్న చింతపండు, కొండచీపుర్లు, పిక్క తీసిన చింతపండు, ముసిడిక పిక్కలు, అడవి తేనె, విప్ప వ వ్వు, మా రే డు గ డ్డ లు, క ర క్కా య లు, కుంకుడుకాయలు, ఎండు ఉసిరి మొదలగు అటవీ ఉత్పత్తులన్ని గతేడాది కంటే జీసీసీ ధరలు పెంచి గిరిజన రైతులకు అందిస్తుందని పీఓ తెలిపారు. దీన్ని గిరిజన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈ ఏడాది సీజనుకు ముందే గిరిజన గ్రామాల్లో కరపత్రాలు,పత్రికలు,అవగాహన సదస్సుల ద్వారా జీసీసీ ద్వారా అందిస్తున్న ధరలు గురించి తెలియ జేసినట్లు చెప్పారు ఎప్పటికప్పుడు పెరిగిన ధరలు గిరిజనులకు తెలియ జేస్తున్నామని, ప్రభుత్వం ప్రకటించిన కిలో చింతపండు మద్దతు ధర రూ.32.40 పై. నుంచి రూ.36.00లుగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇంత వరకు పార్వతీపురం డివిజన్ పరిధిలో సుమారు రూ.1.75 కోట్ల అటవీ ఉత్పత్తులను కొనుగోళ్లు చేశామని, ఇంకా కొనుగోలు చేయవలసియున్నదని పీఓ తెలిపారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్వతీ పురంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పార్టీ వ్యవస్థా పకులు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పట్టణంలో పలుచోట్ల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. నియోజకవర్గంలోని పార్వతీపురం పట్టణం, పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట మండలాల్లోని అన్ని గ్రామాల్లో పండగవాతావరణంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. క్యాంపు కార్యాలయం వద్ద భారీ ఎత్తున సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరైన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటివరకు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున సేవాకార్యక్రమాలను నిర్వహించారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలో 9 మంది ఎంపిక

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలో గల చినమేరంగిలో ఉన్న శత్రుచర్ల శశికళాదేవి ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాల పంట పండింది. ఈ కళాశాల నుండి 2024-25 విద్యా సంవత్సరంలో నెల రోజుల క్రితం విజయనగరంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు జరిగితే ఇదే కళాశాల నుండి తొమ్మిది మంది హాజరయ్యారని ఆ తొమ్మిది మంది ఎంపిక కాబడ్డారని కళాశాల ప్రిన్సిపల్ ఎల్. విజయలక్ష్మి తెలిపారు. ఇందులో డిప్లమో మెకానికల్ ఇంజనీరింగ్ నుండి కొండేటి షణ్ముఖరావు వీల్స్ ఇండియా లిమిటెడ్ లో డిప్లమో ట్రైనీగా ఏడాదికి రెండు లక్షల నలభై వేల ప్యాకేజీ జీతానికి ఎంపికయ్యారు. అదేవిధంగా అదే బ్రాంచికి చెందిన జి. దుర్గాప్రసాద్, దొర ఎస్. జ్ఞానానంద కుమార్, కొప్పర్ల ప్రభాస్ వర్మ, యాళ్ల మాధవ అనే విద్యార్థులు ఎం.కె ఎంబెడెడ్ సొల్యూషన్స్ కంపెనీ వారు సంవత్సరానికి 1.8 లక్షలు జీతానికి కేడ్ డిజైనర్ గా ఎంపిక చేశారు. ఇక సివిల్ ఇంజనీరింగ్ డిప్లమా నుండి కర్రి ఇందు, బాలాసింగి ఉదయ్ కిరణ్ అనే విద్యార్థులను అవిజ్ఞా కన్స్ట్రక్షన్స్ ప్రాజెక్ట్ అనే కంపెనీ వారు రెండులక్షల అరవై వేల ప్యాకేజీ ఏడాదికిస్తూ కనెక్షన్ సైట్ సూపర్వైజర్లుగా తీసుకున్నారు. ఇక ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ డిప్లమాకు చెందిన పోరాడ దినేష్ అనే విద్యార్థికి రాయల్ ఎన్ఫీల్డ్ కంపెనీ వారు రెండు లక్షల నలభై వేలు సంవత్సర ప్యాకేజీకి డిప్లమాట్రైనీగా తీసుకున్నారు. శనివారం కళాశాలలో జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ రాగాల అప్పలకొండ చేతుల మీదుగా ప్రిన్సిపాల్ విజయలక్ష్మి నియామక పత్రాలు అందజేయించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వైద్యాధికారి డాక్టర్ ఆర్. కృష్ణ చైతన్య, ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి. నరేష్ బాబు కళాశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటీలకు అండగా కూటమి ప్రభుత్వం

రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర - కురుపాం : ముస్లిం మైనారిటీలకు ఎల్లప్పుడూ తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక జామియా మశీదులో పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలు కు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మతగురువు ప్రార్థన అనంతరం ముస్లింలు తో కలిసి ఇఫ్తార్ విందు చేశారు. అనంతరం ముస్లిం పేదలకు స్వంతంగా తోఫా సరుకులు పంపిణీ చేశారు. కురుపాం ముస్లింలు సమస్యలు తెలుసుకునీ పరిష్కారం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యలు పరిష్కరించేందుకు మైనారిటీ ఎ.డి తో ఫోన్ లో మాట్లాడారు. ముస్లిం మతపెద్దలు, తెలుగు దేశం పార్టీ నాయకులు కెవికొండయ్య, రంజిత్ కుమార్ షేక్ షాదుల్లాభాషా, షేక్ బకారి, షేక్ అలీం, చందక రామకృష్ణ, బలగ రామకృష్ణ, కర్రి శ్రీనివాస్, ఆకుల రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

పాలకొండలో మాదిగలు విజయోత్సవాలు...మాదిగలకు న్యాయం జరిగింది

విశాలాంధ్ర - పాలకొండ : మాదిగ కుల సామాజిక వర్గానికిఇన్నాళ్లకు న్యాయం జరిగిందని మాదిగ ఉద్యోగుల ఫోరం సీనియర్ నాయకుడు యమ్మల సతీష్ కుమార్ పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణకు కేంద్రం ఆమోదం తెలపడంతో శనివారం పాలకొండలో మాదిగ ఉద్యోగుల ఫోరం ఆధ్వర్యంలో విజయోత్సవాలు నిర్వహించారు. మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సతీష్ కుమార్ మాట్లాడుతూ 2004 తర్వాత మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతూ వచ్చిందని,అయితే కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమన్నారు.మాదిగ దండోర ఉద్యమం నుంచి నేటి వరకు తమకు సహకరించిన వారందరికీ ధన్యవాదములు తెలిపారు. రాష్ట్రం యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల ఫోరం రాష్ట్ర నాయకుడు అలజంగి చిన్నారావు, నియోజకవర్గ అధ్యక్షుడు లోపింటి జడ్డియ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు భోగి విశ్వేశ్వరరావు, గర్భాపు రమేష్, భోగి జేమ్స్ యందవ మరియాదాస్,తోలేటి నీలయ్య,మాదిగ ఉద్యోగ ఫోరం పాలకొండ సలహాదారుడు గుత్తావిల్లి లాజరస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొరటాన రవి, జనరల్ సెక్రటరీ పుట్ట భీమేశ్వరరావు, కోశాధికారి యందవ పుష్పనాథం, జిల్లా నాయకులు సార్తి మహేశ్వరరావు, కురమాన రమేష్, యందవ రాజు, సురగల మోహన్, సురగల మధు, మాదిగ స్టూడెంట్స్ ఫోరం నాయకులు కర్రి సతీష్‌కుమార్, యందవ సునీల్‌కుమార్, గుంట రామకృష్ణ, ఈశ్వరరావు తదితరు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు క్రింద పడి మృతి చెందిన వ్యక్తి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా వడ్డిగూడెం కాలనీ గ్రామానికి చెందిన వ్యక్తి ముత్యాల నాగేశ్వరరావు (51) వాహనం పై నుండి ప్రమాదవశాత్తు క్రిందపడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది వివరాలు శ్రీరామగిరి మిర్చి బస్తాలను బొలెరో లోడ్ చేసుకొని కూలీలు ఆవాహనం పైకి ఎక్కి కూర్చున్నారు. వాహనం వస్తుండగా మృతుడికి ఫోన్ రావటంతో ఫోన్ మాట్లాడుతూ వస్తుండగా, రేఖపల్లి ఊరు చివర రాజులు బండ దగ్గర కు వచ్చేసరికి అదుపుతప్పు వాహనం పైనుంచి కింద పడిపోయాడు. దీంతో మృతుడి తలకు బలమైన గాయం ఐంది. దీంతో తోటి కూలీలు ముందుగా రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకు వెళ్ళి అక్కడినుంచి కోతులగుట్ట ప్రభుత్వ వైద్యశాలకు తరలించే సరికి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈమేరకు పోలీసులు శనివారం కేసునమోదు చేసి, కోతులగుట్ట వైద్య శాల వద్ద పోస్ట్ మార్టం నిర్వహించి, దర్యాప్తు చేస్తున్నారు.

మనసున్న మారాజు మజ్జారావు

విశాలాంధ్ర - పాచిపెంట : సొంత లాభము కొంత మానుకో పొరుగు వాడికి తోడుపడవై అనే సూక్తులు చెప్పడానికి బాగానే ఉంటాయి కానీ చేయటానికి ఎవరు సాహసించరు అయితే మండలంలో కొత్తవలస గ్రామానికి చెందిన మాదిరెడ్డి మజ్జి రావు మాటలు రాని బిక్షగాడు కాలు కాలిపోయి పురుగులు పట్టి రోడ్డు అంచున పడి ఉంటే చెల్లించిన ఆయన తన సొంత డబ్బులతో మందులు కొని ముట్టుకోవడానికి కూడా వీలు కానీ పురుగులు కారి వున్న ఆ బిక్షగాడికి వైద్య సేవలు అందించి ఔరాఅని పించుకున్నాడు. మానవసేవే..మాధవసేవ అన్నారు పెద్దలు. మాటలు రాని మతిస్థిమితం లేని అనాధకు సేవలు చేస్తూ మానవత్వం చాటుకున్న గొప్ప వ్యక్తి టిడిపి నాయకులు మాదిరెడ్డి మజ్జారావు గొప్పతనాన్ని పలువురు కొనియాడుతున్నారు. మండల కేంద్రమైన పాచిపెంటలో మతిస్థిమితం లేక మాటలు రాని ఒక అనాధ ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురయ్యాడు. కాలుకు పెద్ద గాయం అయ్యింది. స్థానిక ప్రజలు ఆ మూగ వ్యక్తి బాధను చూసి ఏమీ చేయలేక దగ్గరకు వెళ్ళలేక మాకెందుకులే అన్నట్టు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రోగం ముదిరి ఆ వ్యక్తి అనారోగ్యానికి గురయ్యాడు. అది చూసిన మాదిరెడ్డి మజ్జారావు మనసు ఉండలేకపోయింది. అతడు స్పందించి గత 20 రోజులుగా ప్రతిరోజు ఆ అనాధకు వైద్యం అందిస్తూ తన వంతు సాయం చేస్తున్నారు. అతడు చేస్తున్న సేవలను పలువురు గుర్తించి అతడితోపాటు ఆ అనాధకు తమ వంతు సేవలు అందిస్తున్నారు.

శాశ్వత లోక్‌అదాలత్‌పై అవగాహనా సదస్సు

విశాలాంధ్ర - బెలగాం : ప్రజా ప్రయోజన సేవలకు సంబంధించి, శాశ్వత లోక్ అదాలత్ ఆవశ్యకత, సామర్థ్యం పెంపుదల, కేసుల పరిష్కార విధానం, సామర్థ్య పెంపుదల మార్గాలు, వివాదాలను పరిష్కరించే అధికారం శాశ్వత లోక్ అదాలత్‌కు ఉందని, వాటిని వినియోగించు కోవాలని పార్వతీపురం రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు పేర్కొన్నారు. శనివారం జిల్లా కోర్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పారా లీగల్ వాలంటీర్ల శిక్షణా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు, విద్యుత్ సరఫరాలో వివాదాలు, పోస్టల్, టెలిఫోన్ సేవల్లోని వివాదాలు, పారిశుధ్యం, ప్రజా సంరక్షణ సేవల్లో సమస్యలు, బ్యాంకులు, ఇతర ఆర్థిక లావాదేవీలు జరిపే సంస్థల్లోని వివాదాలను పరిష్కరించే అధికారం శాశ్వత లోక్ అదాలత్‌కు ఉందని వివరించారు. ఆసుపత్రులు, డిస్పెన్సరీల సేవల వల్ల వచ్చే వివాదాలు, భీమా సంస్థల్లో వివిధ కారణాలలో ఏర్పడే సమస్యలను శాశ్వత లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకొవచ్చునని సూచించారు.శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షునిగా జిల్లా జడ్జి స్థాయి అధికారి ఉంటారని, ఆయనతో పాటు ఇద్దరు సభ్యులు ఉంటారన్నారు. కక్షిదారుడు లోక్ అదాలత్‌కు దరఖాస్తు చేసుకుంటే ఎటువంటి రుసుము చెల్లించకుండా సమస్యను పరిష్కరించుకోవచ్చునని అన్నారు. ఇరుపక్షాలకు అంగీకారమైన తీర్పు ఇవ్వడం జరుగుతుందని, కక్షిదారులు రాజీ షరతులకు అంగీకరించకుంటే న్యాయస్థానాల మాదిరిగానే తీర్పు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. శాశ్వత లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు అంతిమమని, దీనిపై అపీల్ చేసుకునే అవకాశం ఉండదన్నారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్లు చేయవలసిన విధివిధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు టి. జోగారావు, ప్రభుత్వ సహాయ అడ్వకేట్ బి. సత్యనారాయణ, సీనియర్ అడ్వకేట్ ఎం.వి రమణ, జూనియర్ అడ్వకేట్ ఎ. లక్ష్మీపతిరాజు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని గిరిజనుల రెవెన్యూ సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : రెవెన్యూ సదస్సులో గిరిజనులు చేసుకున్న దరఖాస్తు వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ స్టేట్ కోఆర్డినేటర్ సందీప్ కుమార్ కోరారు. శనివారం ఆయన గిరిజనులతో కలిసి మండల తహసీల్దార్ రెడ్డి పకీరును కలిసి పరిస్థితి వివరించారు. రెవెన్యూ సదస్సులో కొండపోగు పట్టాలు, రెవెన్యూ భూమి, డి పట్టాల విషయంలో పలువురు గిరిజనులు దరఖాస్తు చేసుకొన్న విషయం ఆయన గుర్తు చేశారు. వీటిని తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ స్వచ్ఛంద సంస్థ ఫీల్డ్ కో ఆర్డినేటర్ బిడ్డిక సుగ్రీవులు అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉత్పత్తిలో మరోసారి రికార్డు

విశాలాంధ్ర - సీలేరు : సీలేరు జలవిద్యుత్ కేంద్రంలో రోజువారీ (24 గంటల) విద్యుత్ ఉత్పత్తి అత్యధికంగా 5.325 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తిని చేసి మరోసారి రికార్డును బ్రేక్ చేసింది. రికార్డులపై రికార్డులను నెలకొల్పు తుండటంతో ఏపీ జెన్‌కో ఉన్నతాధికార్లు సీలేరు కాంప్లెక్స్ అధికారలను మరోసారి కొనియాడారు. సీలేరు జలవిద్యుత్ కేంద్రంలో గత ఫిబ్రవరి 26 రోజువారి విద్యుత్ ఉత్పత్తిలో 4.949 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేసి సీలేరు జలవిద్యుత్ కేంద్రం చరిత్రలోనే మొదటి అత్యధిక రికార్డుగా నమోదు చేసుకుంది. కాగా గత బుధవారం 5.126 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసి గత నెలలో నెలకొల్పిన ఆల్ టైమ్ రికార్డును బ్రేక్ చేసింది. తాజాగా గురువారం ఉదయం ఆరు గంటల నుంచి శుక్రవారం ఉదయం 6 గంటల సమయానికి 24 గంటల్లో 5.325 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి ఆల్ టైం అత్యధిక రికార్డును నెలకొల్పింది. సీలేరు జలవిద్యుత్ కేంద్రం నెలకొల్పిన 58 ఏళ్లలో ఇదే అత్యధిక రికార్డు అని స్థానిక జలవిద్యుత్ కేంద్రం ఈఈ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు

విశాలాంధ్ర - కొయ్యూరు : లిప్రజలే దేవుళ్ళు అంటూ అన్న నందమూరి తారకరామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగిందిలి అని అన్నారు గత 43 ఏళ్లగా తెలుగుదేశం పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని దేశంలోనే తిరుగులేని పార్టీగా నిలిచిందన్నారు నేడు రాష్ట్రంలో కూటమిగా ఏర్పడిన తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడిగా ఏర్పడిన ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళుతున్నారు డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రం తో పాటు గిరిజన ప్రాంతం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు అన్నారు ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేడిపోయిన సత్తిబాబు యూనిట్ ఇంచార్జి కూనిశెట్టి చంద్రరావు బూత్ ఇంచార్జ్ వజ్రపు రమణ జీలకర్ర శ్రీను పీసా కమిటీ కార్యదర్శి వసపరి బొజ్జీబాబు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఘనంగా నిర్వహించడం జరిగింది జరిగింది

వైసీపీ అనుబంధ విభాగాలకు కార్యదర్శుల నియామకం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి అనుబంధ విభాగాలకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయి వివిధ పార్టీ అనుబంధ విభాగాలలో పలు హోదాలలో పార్వతీపురం నియోజకవర్గం నుంచి 4 వైసిపి నాయకులను నియమించడం జరిగిందని మాజీ శాసనసభ్యులు అలజంగి.జోగారావు తెలిపారు. రైతు విభాగం కార్యదర్శిగా పార్వతీపురం మండలానికి చెందిన యర్రాంద్రాపు తిరుపతిరావు, రాష్ట్ర మహిళా ఎస్సీ సెల్ విభాగం జనరల్ సెక్రటరీగా పార్వతీపురం పట్టణం నుంచి గండి భాగ్యవతి, రాష్ట్ర వాలంటీర్ విభాగం కార్యదర్శిగా పార్వతీపురం మండలం నుంచి తెర్లి హేమలత, రాష్ట్ర బూత్ కమిటీ విభాగం సంయుక్త కార్యదర్శిగా పార్వతీపురం మండలం నుంచి జక్కు ప్రవీణ్ కుమార్ లు నియామకం కావడం జరిగినది.వాళ్లందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు విశ్వావసు ఉగాది వేడుకలు : జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఆదివారం లయన్స్ క్లబ్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఉగాది వేడుకలు ప్రారంభం అవుతాయని ఆయన చెప్పారు. శనివారం ఉగాది వేడుకలపై సంబంధిత శాఖాధికారులతో టెలి కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో లయన్స్ కళ్యాణ మండపం వేదికగా ఈనెల 30వ తేదీన ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా మామిడి తోరణాలు, అరటి చెట్లతో అలంకరణలు ఉండాలని అన్నారు. వేదిక లోపల, వెలుపల ప్రభుత్వ చిహ్నాంతో ఫ్లెక్సీ బ్యానర్లను ఏర్పాటుచేయాలని సూచించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని మంగళ వాయిద్యాలు, పంచాంగ శ్రవణం, వేద పండితుల ఆశీర్వచనం, ఉగాది పచ్చడి, పులిహొర వంటి సంప్రదాయ ప్రసాదాల ఏర్పాట్లను దేవాదాయ శాఖ అధికారులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. జిల్లా మంత్రివర్యులు, ఇతర ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందని ఆయన చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులకు ఘనంగా దుస్సాలువ, జ్ఞాపికతో సత్కరించాలని కలెక్టర్ అన్నారు. ఉగాది వేడుకలకు జిల్లా అధికారులు అందరూ సంప్రదాయ దుస్తులతో హాజరు కావాలని సూచించారు. రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్ సభ్యుల భాగస్వామ్యం సంతోషదాయకం అన్నారు. అందరూ ఆహ్వానితులేఅని, అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎనిమిది మంది అర్చకులకు సత్కారం

దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో 65 సంవత్సరాల వయస్సు దాటిన ఎనిమిది మంది అర్చకులకు సత్కారం, నగదు పారితోషికంను దేవదాయ ధర్మదాయ శాఖ నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు అనుగుణంగానే ఎంపిక ప్రక్రియ



విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో స్వయం ఉపాధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అర్హులను నిబంధన ప్రకారమే ఎంపిక చేస్తామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంబంగి రమేష్ తెలియజేశారు. శనివారం ఆయన వివిధ బ్యాంకు మేనేజర్లతో కలిసి ధ్రువపత్రాల పరిశీలన చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మండలానికి 1,65,50,000 రూపాయల విలువతో కూడిన 86యూనిట్లు మంజూరయ్యాయని అన్నారు. ఇందులో రెండు లక్షల వరకు 60 యూనిట్లు, రెండు లక్షల నుండి 3 లక్షల వరకు 19 యూనిట్లు, 3 లక్షల నుండి 5 లక్షల రూపాయల వరకు 7 యూనిట్లు మంజూరయ్యాయని ఆయన తెలియజేశారు. దీనికై మొత్తం 398 మంది దరఖాస్తు చేశారని వీరిని అన్ని విధాలా పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అర్హులను గుర్తించి ఎంపిక చేస్తామని ఆయన అన్నారు.